నకిలీ బంగారు నాణేల విక్రయదారుల అరెస్టు

నకిలీ బంగారు నాణేలతో పాటు నగదును చూపిస్తున్న బాలానగర్ జోన్ డీసీపీ సురేశ్‌కుమార్, ఎస్‌వోటీ డీసీపీ శ్రీనివాస్

కుత్బుల్లాపూర్,జూలై20: తక్కువ ధరకు బంగారం నాణేలు అంటూ నమ్మ బలికి నకిలీ బంగారు నాణేలు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్న ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. బాలానగర్ జోన్ డీసీపీ సురేశ్‌కుమార్ శనివారం విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. ఉప్పల్‌లో నివాసముంటున్న యాశల కుమారస్వామి అలియాస్ ఒల్లకంటి రాజు, మహేశ్, గుంటూరు ప్రాంతానికి చెందిన వేముల పుల్లారావు, పల్నాడు ప్రాంతానికి చెందిన బత్తుల సాంబశివరావు ముగ్గురు పాత నేరస్తులు. వీరు అమాయక ప్రజలకు బంగారు నాణేలు తక్కువ ధరకే ఇస్తామంటూ నమ్మ బలికించి నకిలీ బంగారు నాణేలను ఇచ్చి సొమ్ము చేసుకుంటున్నారు. దీంతో వికారాబాద్ జిల్లా తాండూరు ప్రాంతానికి చెందిన కొర్వార్ అంజలి నమ్మింది. వాట్సాప్ కాల్ ద్వారా మహేశ్‌ను సంప్రదించగా మార్కెట్ ధర కంటే రూ.10 వేలు తక్కువ ధరకు బంగారు నాణేలు అమ్ముతానని విజయవాడకు రావాలని సూచించాడు.

తాను రాలేనని చెప్పడంతో మహేశ్ తిరిగి అంజలికి ఫోన్ చేసి తాను హైదరాబాద్‌కు తీసుకొస్తానని కనీసం 1/2 కేజీల కొనుగోలు చేయాలని సూచించడంతో అంజలి మరో ఇద్దరు మంచిని భానురేఖ, ప్రభావతి లను కలుపుకొని కొనుగోలు చేసేందుకు సిద్ధమయ్యారు. ఈ నెల 19న మధ్యాహ్నం షాపూర్‌నగర్ చౌరస్తాలో శుభం హోటల్‌కు రావాలని తెలుపడంతో ముగ్గురు బాధితులతో పాటు మరో ఇద్దరు స్వర్ణకారులు ప్రవీణ్, బసవ వెళ్లారు. విశ్వసనీయ సమాచారం మేరకు బాలానగర్ ఎస్‌ఓటీ పోలీసులతో పాటు జీడిమెట్ల పోలీసులు రెక్కి నిర్వహించారు. హోటల్‌లోని రూం నంబర్ 306లో బంగారు నాణేలను కొనుగోలు చేస్తున్న క్రమంలో పోలీసులు దాడులు చేసి ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. రూ.28.5 లక్షల నగదు, 200 గ్రాముల విలువ గల 100 నకిలీ బంగారు నాణేలతో పాటు ఆరు ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. సమావేశంలో బాలానగర్ జోన్ ఎస్‌ఓటీ డీసీపీ శ్రీనివాస్, అడిషనల్ డీసీపీ శోభన్‌కుమార్, బాలానగర్ ఏసీపీ హనుమంతు, జీడిమెట్ల సీఐ మల్లేశ్ పాల్గొన్నారు.

'నేరస్తులపై ఉక్కుపాదం మోపుతాం'

జూబ్లీహిల్స్,జూలై20: రాచకొండ కమిషనరేట్ పరిధిలో నేరస్తులపై ఉక్కుపాదం మోపుతామని.. ఎలాంటి నేరం జరిగినా 24 గంటల్లో నిందితులను పట్టుకుని కఠిన చర్యలు తీసుకుంటామని రాచకొండ సీపీ సుధీర్‌బాబు తెలిపారు. శనివారం కోర్టు మానిటరింగ్, మహిళలు..చిన్నారుల భద్రతా అంశాలపై సంబంధిత అధికారులతో వేర్వేరుగా సమీక్షా సమావేశాలు నిర్వహించారు. ఘట్‌కేసర్ పరిధిలో నమోదైన నాలుగున్నరేండ్ల చిన్నారి అపహరణ, అసభ్య ప్రవర్తన కేసులో నిందితుడికి పదేండ్ల కారాగార శిక్షతో పాటు బాధిత కుటుంబానికి రూ. లక్ష పరిహారం అందించారని తెలిపారు. కోర్టు పరిధిలోని కోర్టు మానిటరింగ్ అధికారులు, కోర్టు కానిస్టేబుల్స్ సమాన్లు, వారెంట్ల జారీ సమయంలో సమర్థవంతంగా పనిచేయాలని.. కేసులను త్వరితగతిన దర్యాప్తు పూర్తిచేసి నేరస్తులకు శిక్షలు పడేలా బలమైన సాక్ష్యాధారాలను సేకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీసీఆర్‌బీ ఏసీపీ రమేశ్, ఏసీపీ లక్ష్మీకాంత్ రెడ్డి, ఇన్‌స్పెక్టర్ మహేందర్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

శుభాకాంక్షలు

అంబర్‌పేట, జూలై 20: బాగ్‌అంబర్‌పేట డీడీ కాలనీకి చెందిన ప్రముఖ న్యాయవాది పూర్ణ చందర్‌రావు తెలంగాణ హైకోర్టు గవర్నమెంటు ప్లీడర్(జీపీ)గా నియమితులయ్యారు. అలాగే హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు స్పెషల్ జీపీగా న్యాయవాది వెంకటేశ్వర్లు నియమితులయ్యారు. ఈ సందర్భంగా డీడీ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, ఆత్మీయులు డాక్టర్ హరిచరణ్, డాక్టర్ పుట్ట పాండురంగయ్య ఆధ్వర్యంలో శనివారం వారిద్దరిని కలిసి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. ప్రతినిధులు గోవర్ధన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ ధనుంజయ్ నాయక్, ప్రవీణ్‌యాదవ్, రాంరెడ్డి, నల్లారి రాజేందర్, హరి, డాక్టర్ రాజ్‌కుమార్‌జాదవ్, సాయి సూరి, ఏడెల్లి భాస్కర్, ఉదయ్, సంతోష్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

పర్మిట్‌రూంలో విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

కేపీహెచ్‌బీ కాలనీ, జూలై 20 : ఓ వైన్‌షాప్ పర్మిట్ రూంలో విద్యుత్‌షాక్‌తో వ్యక్తి మృతి చెందాడు. సీఐ వెంకటేశ్వర్‌రావు తెలిపిన వివరాల ప్రకారం.. కటకం తిరుమలరావు (45) కేపీహెచ్‌బీ కాలనీ 3వ ఫేజ్‌లోని ఓ కర్రీ పాయింట్‌లో హెల్పర్‌గా పనిచేస్తున్నాడు. ఈ నెల 18న రాత్రి 11.30 గంటలకు కేపీహెచ్‌బీ కాలనీ 3వ ఫేజ్‌లోని పోచమ్మ దేవాలయం పక్కన ఉన్న బాలాజీ వైన్స్‌లోని పర్మిట్ రూంలో మద్యం సేవించిన అతడు విద్యుత్ షాక్‌తో మృతి చెందాడు. వైన్‌షాప్ నిర్వాహకులు ఈ విషయాన్ని దాచిపెట్టేందుకు యత్నించారు. పోలీసులకు అందిన సమాచారం మేరకు గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు గుర్తించారు. బంధుమిత్రులను విచారించగా..చనిపోయిన వ్యక్తి తిరుమలరావుగా గుర్తించడంతో పాటు.. బాలాజీ వైన్స్‌లోని పర్మిట్ రూంలో తాగిన మైకంలో విద్యుత్‌షాక్‌తో మృతి చెందినట్లు తేల్చారు. బాలాజీ వైన్స్ నిర్వాహకుల నిర్లక్ష్యం కారణంగా మృతి చెందినట్లు మృతుడు సోదరి సుశీల ఫిర్యాదు మేరకు వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. .

పార్కింగ్ చేసిన వాహనాలే టార్గెట్

కుత్బుల్లాపూర్, జూలై 20 : జులాయిగా తిరుగుతూ జల్సాలకు అలవాటు పడిన నిందితుడు దొంగతనాల బాట పట్టాడు. పార్కింగ్ చేసిన ద్విచక్రవాహనాలే టార్గెట్‌గా చేసుకొని తక్కువ ధరకు అమ్ముతున్న వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాలను బాలానగర్ జోన్ డీసీపీ సురేశ్‌కుమార్ శనివారం వెల్లడించారు. ఏపీ కృష్ణా జిల్లా విజయవాడకు చెందిన మహ్మద్ ఇస్మాయిల్ కొంతకాలంగా సంగారెడ్డి జిల్లా సింగూర్‌లో ఉంటున్నాడు. మద్యానికి బానిసై జల్సాలకు అలవాటు పడ్డాడు. దీంతో డబ్బుల కోసం బైక్ దొంగతనాలకు పాల్పడుతూ వాటిని ఆటో మొబైల్‌లో రంగంలో పని చేసే జగద్గిరిగుట్ట ప్రాంతానికి చెందిన మహ్మద్ కురేషాబాబా, మెదక్ జిల్లా పుల్కల్ ప్రాంతానికి చెందిన పెద్దకాటిక సోహెల్, సంగారెడ్డి జిల్లా జోగిపేట ప్రాంతానికి చెందిన మంగళి శ్యామ్, సూర్యాపేట జిల్లా కోదాడ ప్రాంతానికి చెందిన షేక్ హుస్సేన్‌లకు తక్కువ ధరలకు అమ్మేవాడు. నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ తరలించి ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసినట్లు తెలిపారు. చాకచక్యంగా కేసును ఛేదించిన సీసీఎస్ బాలానగర్ ఇన్‌స్పెక్టర్ రాజు, జీడిమెట్ల ఎస్‌హెచ్‌వో మల్లేశ్, ఎస్ఐ రాజు, పోచయ్యను అభినందించారు.

పోలీసుల అదుపులో నిందితులు, స్వాధీనం చేసుకున్న బంగారు ఆభరణాలు

ఆభరణాలు చోరీకి పాల్పడిన నిందితుల అరెస్ట్

బేగంపేట్ జూలై 20: బంగారు ఆభరణాలు దోచుకువెళ్లిన ఐదుగురు నిందితులను సికింద్రాబాద్ మార్కెట్ పోలీసులు అరెస్ట్ చేశారు. వీరి వద్ద నుంచి 650 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. శనివారం ఉత్తర మండలం అదనపు డీసీపీ అశోక్, మార్కెట్ ఇన్‌స్పెక్టర్ రాఘవేందర్ వివరాలు వెల్లడించారు. గౌలిగూడలో సెంటర్‌లో పనిచేసే మహేందర్ లోహార్, దినేశ్, ప్రవీణ్‌కుమార్, భవానీగిరి, ఉమేశ్ స్నేహితులు అల్వాల్‌లో నివాసముంటున్నారు. కాగా దినేశ్ శాంతినాథ్ జువెల్లరీస్ షాపులో తయారు చేసిన బంగారు ఆభరణాలు తరచుగా ఇతర షాపులకు తీసుకొని వెళ్లి చూపిస్తుంటాడు. రెండు రోజుల క్రితం సికింద్రాబాద్ పాట్ మార్కెట్‌లోని శాంతినాథ్ జువెల్లరీ షాపునకు చెందిన దినేశ్‌జైన్ క్లాక్‌టవర్ సమీపంలోని శ్రీని జువెల్లరీస్ నుంచి సుమారు కిలో బంగారు ఆభరణాలను ద్విచక్ర వాహనంపై తీసుకువెళ్తున్నాడు. అయితే శాంతినాథ్ జువెల్లరీస్‌లో పనిచేసే రాజస్థాన్‌కు చెందిన మరో నలుగురుతో కలిసి దినేశ్‌జైన్ ఈ దోపిడీకి పథకం రచించి ఆభరణాలను చోరీ చేసినట్లు గుర్తించారు. నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

అన్నా అని పిలిచినందుకు ప్రియురాలిపై దాడి

వెంగళరావునగర్, జూలై 20 : అన్నా అని పిలిచినందుకు ప్రియురాలిపై ప్రియుడు దాడిచేసిన సంఘటన మధురానగర్ పోలీసు స్టేషన్‌లో పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. రెండేళ్ల క్రితం యువతి చదువు కోవడానికి హైదరాబాద్‌లోని రహ్మత్‌నగర్‌కు వచ్చింది. యువతి ఉంటున్న బిల్డింగ్‌లోనే మూడో అంతస్థులో సిద్దార్థ్ ఉండేవాడు. ఇద్దరి మధ్య పరిచయం కాస్తా ప్రేమగా మారింది. ప్రియురాలితో సన్నిహితంగా ఉన్నప్పుడు సిద్దార్థ్ ఫొటోలు, వీడియోలు తన ఫోన్‌లో తీసుకున్నాడు. కాగా ఇరు కుటుంబాలు వ్యతిరేకించగా తనని మర్చిపొమ్మంది ప్రియురాలు. దీంతో తట్టుకోలేని సిద్దార్థ్ ఆ యువతిని వెంబడిస్తూ తన ప్రేమను కొనసాగించాలని కోరాడు. అందుకు ఆమె నిరాకరించింది. వేధింపులు భరించలేక రెండు నెలల క్రితం యువతి మధురానగర్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి యువకుడిని అరెస్టు చేశారు. అయినప్పటికీ సిద్దార్థ్‌లో మార్పు రాలేదు. ప్రియురాలితో సన్నిహితంగా ఉన్న ఫొటోలను గత నెల 29న తన ఇన్‌స్టాలో పోస్ట్ చేశాడు. అది చూసిన ప్రియురాలు ప్రియుడికి ఫోన్ చేసి అన్నా ఆ ఫొటోని డిలీట్ చెయ్ అని అంది. ఊహించని పిలుపు విని తట్టుకోలేని సిద్ధార్థ్ ప్రియురాలిని దారికాచి అడ్డుకుని ఆమె ముఖంపై, కడుపు, వీపు పై దాడి చేశాడు. బాధిత యువతి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

సైబరాబాద్‌లో 12మంది ఇన్‌స్పెక్టర్ల బదిలీ

సిటీబ్యూరో, జూలై 20 (నమస్తే తెలంగాణ): సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలో 12మంది ఇన్‌స్పెక్టర్లను బదిలీ చేస్తూ సీపీ అవినాశ్ మహంతి ఆదేశాలు జారీచేశారు. పలు రకాల ఆరోపణలు వచ్చిన కొంత మంది ఇన్‌స్పెక్టర్లను లూప్‌లైన్‌కి బదిలీ చేయగా లూప్‌లైన్‌లో ఉన్న వారికి ఆయా ఠాణాల్లో పోస్టింగ్‌లు కల్పించారు.

హెరాయిన్‌తో పట్టుబడ్డ వ్యక్తి అరెస్టు

పీర్జాదిగూడ, జూలై 20: హెరాయిన్‌ను తీసుకెళ్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసిన ఘటన మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. రాజస్థాన్‌కు చెందిన దినేశ్ కుమార్ తక్కువ ధరకు హెరాయిన్‌ని కొనుగోలు చేసి నగరంలో విక్రయిస్తున్నాడు. శనివారం బోడుప్పల్‌లో వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో దినేశ్ వద్ద రూ. లక్ష విలువైన 10 గ్రాముల హెరాయిన్‌ను గుర్తించారు. దీంతో కేసు నమోదు చేసుకుని రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

మాట్లాడుతున్న జాతీయ మానవ హక్కుల కమిషన్ ఇన్‌చార్జి చైర్ పర్సన్ విజయ భారతి

తప్పు చేస్తే చట్టపరంగా శిక్షించాలి

చర్లపల్లి, జూలై 20 : మేడ్చల్, మల్కాజిగిరి కోర్టును జాతీయ మానవ హక్కుల కమిషన్ ఇన్‌చార్జి చైర్ పర్సన్ విజయ భారతి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కోర్టు న్యాయమూర్తుల సమక్షంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ రాజ్యాంగ బద్ధంగా, చట్టబద్ధంగా ప్రజలకు కల్పించిన హక్కుల రక్షణ బాధ్యత మానవ హక్కుల కమిషన్ చేపడుతుందన్నారు. తప్పు చేసిన వ్యక్తిని చట్టపరంగా శిక్షించాలని, చట్టాని దుర్వినియోగం చేస్తే మానవ హక్కుల కమిషన్ సుమోటోగా కేసు స్వీకరించి తగిన న్యాయం చేస్తుందన్నారు. అనంతరం మేడ్చల్, మల్కాజగిరి కోర్టు నుంచి జాతీయ స్థాయికి వెళ్లిన సందర్భంగా మేడ్చల్, మల్కాజగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అమరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో జాతీమ మానవ హక్కుల కమిషన్ ఇన్‌చార్జి చైర్‌పర్సన్ విజయ భారతిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోర్టు న్యాయమూర్తులు, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు మోహన్, సుజాత, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

బండ్లగూడ,జూలై 20: రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై భాను ప్రకాశ్ తెలిపిన వివరాల ప్రకారం.. శంషాబాద్ నుంచి మెహిదీపట్నం వైపు వెళ్తున్న యువకుడిని (35) వాహనం ఢీకొట్టగా అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి సంబంధించిన వివరాలు తెలియక పోవడంతో గుర్తు తెలియని మృత దేహంగా కేసు నమోదు చేసుకుని పోస్ట్‌మార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురికి తరలించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ఓం శివదుర్గా జ్యోతిష్యం

★ వీరు శివదుర్గ దైవశక్తితో కేరళ సమాధి జపం సర్వమంత్ర సిద్ధి పొంది వున్నారు. అఘోర మరియు నాగసాధువులతో కలిసి సాధన పొంది వున్నారు. ఎటువంటి సమస్యలకైనా 11 రోజులలో పరిష్కారం, శివం రోడ్. ఫోన్: 9866177085. NT-333815

PACKERS & MOVERS

★ Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-334246

PEST CONTROL

★ ARG పెస్ట్ కంట్రోల్, సల్వీస్, చెదలు 2BHK 2,000/-, 3BHK 2,500/-, బొద్దింకలు జెల్ 599/- చీమలు, ఎలుకలు, నల్లులు, బల్లులు, న్యూ కన్‌స్ట్రక్షన్ 10 yrs. వారెంటీ. Ph: 9912808736. NT-325883

GOLD FINANCE

★ మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-325884

OLD AGE HOME

★ వృద్ధులు & భార్యాభర్తలు A/c & N/C అటాచ్డ్ బాత్‌రూం, మేడిపల్లి/ఉప్పల్, వృద్ధులు, బెడ్ పేషెంట్లు, ECIL, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతి, 24/7 మెడికల్ సర్వీస్. Ph: 7981467036, 9391039990, 9515474083. NT-333820

★ ఒమేగా హోంకేర్: వంట, ఇంటిపని, వృద్ధులకు, పేషెంట్లను, చిన్నపిల్లలను 24 గం॥ చూసుకొనుటకు మీ ఇంటివద్దకే Sr. కేర్‌టేకర్స్‌ని పంపబడును, హైదరాబాద్. 8977639664, 8977639665. NT-325766-All

PLOT FOR SALE

★ మీ పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు... 1 లక్షకే 121 చ.గజాల ప్లాట్, 20 మొక్కలతో, ఎర్రచందనం, మహాగని. ప్రీ మెయింటెనెన్స్, 10 సం॥లలో లక్షల ఆదాయం. Cont: 8500664291. NT-325889

★ వరంగల్ నేషనల్ హైవే ఫేసింగ్ 121 Sq.yds. జస్ట్ 11 లాక్స్ మాత్రమే, నియర్ యాదాద్రి ఆలేర్ మున్సిపాలిటీ, రిసార్ట్ మెంబర్‌షిప్ ఫ్రీ. మోర్ డీటెయిల్స్: 6304274859. NT-339533

★ షాద్‌నగర్ @ కేశంపేట టౌన్‌లో DTCP లేఅవుట్‌లో ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో 0% ఇంట్రస్ట్‌తో 40 EMI పద్ధతిలో ఓపెన్ ప్లాట్స్ కలవు. డైరెక్ట్ కంపెనీ ఆఫర్, సైట్ విజిట్ కొరకు సంప్ర: 9949695027. NT-333829

★ అతి వేగంగా అభివృద్ధి చెందుతున్న వరంగల్ హైవే AIIMS హాస్పిటల్, బీబీనగర్ రైల్వేస్టేషన్‌కు అతి సమీపంలో HMDA Approved మరియు Farm Plots కలవు. Ph: 9885877877. NT-325757

★ Premium Residential Villa Plots for Sale Sadashivpet, Bhongiri, Meerkhanpet, Nandi Wanaparty. Call for more Details: 9553147826. NT-325756

★ అతి తక్కువ ధరలో జడ్చర్ల Townకి అనుకుని 50 ఎకరాల ఫాంల్యాండ్ గుంట 4.50 లక్షలు మాత్రమే. అవకాడ మొక్కలతో ఆదాయం పంచి ఇవ్వబడును. Ph: 7396428222. NT-325754

VILLA FOR SALE

Prajay water front Phase -1
1512 Sft, 3Bed
267 Sq Yrds
Premium Finish
PH: 9394072199

PLOT FOR SALE

★ క్లియర్ టైటిల్ కలిగిన HMDA & DTCP & RERA అప్రూవ్డ్ కలిగిన ప్లాట్స్ & రిసార్ట్ ప్లాట్స్ కొనుగోలు కస్టమర్స్ గారికి ఇదే మా ఆహ్వానం. 7981217883. NT-339538

★ బీబీనగర్ స్వర్ణగిరి టెంపుల్ దగ్గర ఫాంసైట్ 121, 242 గజాల ప్లాట్లు మరియు భువనగిరి, యాదగిరిగుట్టలో HMDA/DTCP ప్లాట్లు కలవు. Ph: 8639201611, 9849370812. NT-334247

★ TCS ఆదిభట్ల, బొంగులూరు, కొంగర, తుక్కుగూడ ఏరియాలలో ప్లాట్లు, ల్యాండ్స్ కొనబడును, అమ్మబడును. TCS దగ్గరలో రెంటల్ హాస్టల్ బిల్డింగులు అమ్మబడును. డెవలప్‌మెంట్ ప్లాట్లు కావలెను. SLN Realtors & డెవలపర్స్. Ph: 7569805677. NT-327662

★ శ్రీశైలం హైవే ఫార్మాసిటీకి అతి దగ్గర కడ్తాల్ దగ్గరలో DTCP అప్రూవ్డ్ వెంచర్‌లో ఓపెన్ ప్లాట్లు కలవు. Ph: 9603849814, 6305680989. NT-326015

★ కొండమడుగు నాగినేనిపల్లి విలేజ్ ఎయిమ్స్ నుండి 5 మినిట్స్ జర్నీలో 100 ఫీట్ రోడ్‌కి ఫార్మ్‌ల్యాండ్ & కాటేజెస్ per మంత్ 8 వేలు రెంటల్ ఇన్‌కమ్. 121 Sq.yds., 242 Sq. yds. (మార్కెటింగ్ పర్సన్స్ కావలెను) సంప్రదించండి: 8106173322, 8367482483. NT-339539

★ వరంగల్ హైవే, భువనగిరి బైపాస్ అనుకుని వివేరా హోటల్‌కి అతి సమీపంలో HMDA అప్రూవ్డ్ విల్లా ఓపెన్ ప్లాట్స్ కలవు. ఆల్ డెవలప్‌మెంట్స్, Spot రిజిస్ట్రేషన్, Bank Loan available. Ph: 9989032598. NT-3959

★ Gated Community, RERA Approved Villa Plots for Sale with Bank Loans on Bombay Highway, Near Sangareddy. Contact: 9154367697. NT-328289

★ YTDA Final Approved 92 Acres Mega Venture @ Bhuvanagiri Town Open Plots for Sale. Opp: Viver Hotel & Collectorate Building 100, 60, 40, 30 All CC Roads & Beautiful Parks, Avenue Plantation, Bank Loans AVL. 9949997199 / 9440415567 / 9866863131. NT-327683

★ Keesara SDZ High-Value Plot @ ORR Exit 540 Square Yards, W/F, 100 Feet Road @ 45000 per Square Yard 81 x 60, Clear Title. Agents Excuse. Call: 7981239976. NT-327689

LAND FOR SALE

★ మన తెలంగాణలో రెండవ హైదరాబాద్‌గా డెవలప్ అవుతున్న వరంగల్ దగ్గరలో కేవలం 15 లక్షలకే 1/2 ఎకరం భూమి ఎర్రచందనం, శ్రీగంధం మొక్కలతో ఇవ్వబడును. Ph: 9177619716. NT-327680

FLAT FOR SALE

★ కమ్మర్షియల్ 2BHK, 1129 Sft., వెంకటాద్రి థియేటర్ బ్యాక్ సైడ్, దిల్‌సుఖ్‌నగర్, JNTU నిజాంపేట్ రోడ్‌లో హైటెన్షన్ రోడ్ 2BHK, 1015 Sft., W/F & చైతన్యపురి ఫణిగిరి కాలనీ 2BHK, 980 Sft. Ph: 9550615070. NT-326033

★ Jeedimetla, TSIIC Colony, Shapur Rd. New 2 & 3BHK, 1000-1550 Sft. @ 5500 per Sft., Gym, Party Area, 100% Vastu, Power Backup. Ph: 9989225665, 8790738313. NT-326283

★ DSNR, Near Chaitanyapuri Metro & Paanaya Dental College 2BHK, N/F, 975 Sft. Flat for Sale, 44L. Ph: 9949010333. NT-327691

మీకు కావలసిన సమాచారం కొరకు మాదగ్గరున్న వివరాలు... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి...
4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-
హైదరాబాద్ సిటీలోని "నమస్తే తెలంగాణ" ప్రధాన కార్యాలయం, H.O.NO. 17, 8-3-1, Krishnanagar, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857
పద్మావతి నగర్: 9182777202 | మల్కాజిగిరి, E.C.I.L: 9182777125 | అమీర్‌పేట్, పెద్దపల్లి: 9182777126 | ఉప్పల్, తార్నాక: 9182777806 | L.B.నగర్, వనస్థలిపురం: 9182777209 | దిల్‌సుఖ్‌నగర్: 9182777805 | B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్: 9182777204 | కూకట్‌పల్లి, బాలానగర్: 9182777205

మార్కెటింగ్ PROలు కావలెను

ప్రముఖ రియల్ ఎస్టేట్ కొరకు 3 to5 సం.లు అనుభవం గల మార్కెటింగ్ PROలు కావలెను. ఫైనాన్స్, బ్యాంకింగ్, ఎల్.ఐ.సి., మార్గదర్శి, ఇన్సూరెన్స్ మరియు రియల్ ఎస్టేట్ రంగంలో అనుభవం గల వారు కావలెను. జీతం: 50 వేల నుంచి 1 లక్ష మొదట సంప్రదించిన 25 మందికి ప్రాధ్యాన్యత ఇవ్వబడును 9866095547

HOUSE FOR SALE

AREA - UPPAL
100 Sq.Yds.Independent G+1 House with Two Shutters. Opp: Surya Residency, Prashanth Nagar, Uppal.
7032842586

FLAT FOR SALE

★ Musaramabagah Shalivahana Nagar, Near HDFC Bank 2BHK Flats (5) & Pent House 3BHK for Sale Rs. 4.50 Cr. Total. Negotible, No Brokers. Ph: 9182980665. NT-339530

HOUSE FOR SALE

★ Two Houses for Sale: Saradanagar Road No. 5, Near P&T Colony, Gaddiannaram, Land Each House 250 Sq.yds., 1080 Sft. Each, Road 25 Ft. on South. Contact No. 9848457459, 9849154427. NT-328288

REAL ESTATE-WANTED

★ Junior College Required for Acquisition / Purchase in Ameerpet Mandal / Hyderabad City. Ph: 9059121035, 040-23702827. NT-326282

WANTED

★ Recruitment Special Drive: Part Time/Full Time/Work from Home for Women Entreprenuers, Home Makers, Enterprising Youth. Min. Qual: 10th & Above. Age: 18 & above. Call/Wapp: 7038822751, 9849002972. NT-327695

★ RTC 'X' రోడ్స్, అశోకనగర్ బాయ్స్ హాస్టలికి వంటమనుషులు & హౌస్‌కీపింగ్ స్త్రీ/పురుషులు భార్యాభర్తలైన కావలెను. మంచి జీతం, ఉచిత వసతి + భోజనం. Ph: 9949338350. NT-326271

★ Wanted Part Time Xerox Operator at Tarnaka Xerox Centre with Experience. 6 a.m. to 10 p.m. Week Days. 10 a.m. to 2 p.m. Sunday. Ph: 9391036538. NT-1113

TO-LET

★ Large 2BHK Furnished Flat for Rent with Hot Water & AC in Santhosh Nagar Colony, Saidabad, Hyd. Contact: 7286081430. NT-326036

TO-LET COMMERCIAL

★ Commercial 2000 Sft., Fully Furnished Plug & Play, New, 30 Seater Office, Pragathi Plaza, 1st Floor, Ayyappa Society, Madhapur. 9063284312. NT-333840

LEASE

★ East Facing 2 Side Road G+1 Property for Commercial Lease for 5 yrs. at Swaraj Nagar, Borabanda, Suitable for Hotel, Hostels or any Office purpose. 9247941767. NT-326115

COMMERCIAL PROPERTY SALE

★ 560 Square Yds. Commercial Building For Sale, G+2, Jai Bhavani Bar & Restarent Building, Netaji Nagar, Mogalka Nala, Pillar No: 102, N/S/Face. Rental income 4 Lakh. Ph: 9848035071, 7032194227. NT-117

BUILDING & CONSTRUCTION

★ కేవలం 1,650/- లకే per Sft. నాణ్యమైన మెటీరియల్‌తో, 100% వాస్తు, క్వాలిటీ ఇంజినీర్లచే మీకు నచ్చిన రీతిలో ఇండ్లు, బిల్డింగ్‌లు కట్టి ఇవ్వబడును... 9398162671. NT-326035

CHANGE OF NAME

★ I, ABHIJEET SARTHAK BHUSHAN, S/o. Anil Kumar Bhardwaj, R/o. Aparna Sarovar Zenith, I Block 1601, Nallagandla, Hyderabad, Telangana-500 019, have Changed My Daughter's Name from AAYAT BHUSHAN to ANIKA BHUSHAN, D/o. Abhijeet Sarthak Bhushan for all future purposes. NT-326175

WANTED

కౌసల్య మేనేజ్‌మెంట్ సర్వీసెస్‌లో పనిచేయుటకు ఆఫీస్ అసిస్టెంట్స్, అంకౌంట్స్ ఆఫీసర్స్, జూనియర్ హెచ్.ఆర్. కావలెను. వయస్సు 30సం॥ లోపు సంప్ర: నెంబరు.
8096699211
7729985009

CHANGE OF NAME

★ I, Smt. ATTILI SITA RAJYALAKSHMI Alias Smt. TURAGA SITA RAJYALAKSHMI, W/o. Mr. Turaga Venkata Ravi Raj, r/o. 5059 Lake Forest Dr, Peninsula, OH, 44264, USA, hereby declare that I am the holder of Indian Passport bearing No. Y6355655, valid upto 27-02-2034. My Marriage with Mr. Turaga Venkata Ravi Raj on 5th November, 2008. My Surname Changed from ATTILI to TURAGA as per Hindu Marriage Act. So, I Changed My Name as TURAGA SITA RAJYALAKSHMI. NT-339540

★ I, MANDHADI YADAGIRI REDDY, S/o. Mandadi Dasarath Reddy, R/o. H.No. 11-14-302, Siri Nagar Colony, LB Nagar, Saroornagar (V)&(M), RR Dist., TS. Hereby inform that My Original Name is MANDHADI YADAGIRI REDDY, now I have Changed My Name as MANDADI YADAGIRI REDDY, S/o. Mandadi Dasharath Reddy for all purpose. NT-326040

★ I, SOUJANYA EDEAM, W/o. Rudra Sadanandam, R/o. H.No. 8-7-89/187, Chaitanya Nagar, Karmanghat, Saroornagar (M), Ranga Reddy District, Telangana-500 079. Changed My Name as "RUDRA SRILATHA". NT-326274

★ I, V.SRILATHA, W/o. V.Mohan Rao, R/o. H.No. 9-7-60, Flat No. 101, Sumadhura Symphony, Saisagar Enclave, Near RTC Colony, Tirumalgherry, Secunderabad, Hyd., TS-15. Hereby inform that My Name was wrongly entered in My Daughter Education Certificates as V.SUMALATHA and My Correct Name is V.SRILATHA vide affidavit Dt. 19/7/24. NT-326175

CHANGE OF NAME & DOB

★ I, M.PREMLATA, W/o. Mandadi Yadagiri Reddy, R/o. H.No. 11-14-302, Siri Nagar Colony, LB Nagar, Saroornagar (V)&(M), RR Dist., TS. Hereby inform that My Old Name is M.PREMLATA, but now I have Changed My Name as MANDADI PREMLATA REDDY (New Name) and My DOB 10 March, 1965 is wrong and Correct DOB is 10 July, 1966 for all purpose. NT-326039

LOST

★ I, Smt. GUDEPU SWAPNA, W/o. G.Madhav Reddy, Permanent R/o. H.No. 1-11/78/5/1, Budwel, RJNR Mandal, R.R. (D), T.S- 500052. That My Daughter Named Gudepu Navya Shree Lost Her Original 10th Class CICSE Statements pf Marks Memo Hall Ticket No. 7691101, Index No. 1222362/